

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
ఆదివారం 07 డిసెంబర్ 2025 - పేజీలు 8


# ఘనంగా 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- హోంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డ్‌లకు ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు

2లో




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** 63 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ను నరసరావు పేట లింగంగుంట్ల లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు ప్రదర్శనను వీక్షించి చక్కటి కవాతు ప్రదర్శన నిర్వహించిన హోంగార్డ్స్ ను, పెరేడ్ కమాండర్ సుధాకర్ ని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన దేశంలో హోం గార్డ్ వ్యవస్థ 1946 సంవత్సరంలో ప్రారంభం అయ్యిందని ఆ తర్వాత 1963వ సంవత్స రంలో డిసెంబర్ 6వ తేదీన ఈ వ్యవస్థ బాధ్యతాయుతమైన పౌరులు



## ఏపీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ విధి విధానాలు విడుదల

- ఎఐతో రీ-రికార్డింగ్ చేసుకోవచ్చు
- న్యాయపరమైన సమస్యలు తెచ్చుకోవద్దు
- కన్వీనర్ సినీ దర్శకుడు దిలీప్ రాజా

2లో

**తెనాలి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఔత్సాహిక యువతీయువకులకు ప్రోత్సహకరంగా జనవరి 4 న తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఎంతో ప్రతిష్టాత్మశీగా ఎలాంటి ప్రవేశ రుసుం లేకుండా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ విధి విధానాలను పోటీలను నిర్వహిస్తున్న మా-ఏపీ సంస్థ విడుదల చేసింది. ఈ మేరకు పోటీల కన్వీనర్,

## తెనాలిలో బొల్లిముంత విగ్రహం ఏర్పాటు

- కన్నులపండుగగా బొల్లిముంత శివరామకృష్ణ సాహితీ మహోత్సవం
- నటులు గుమ్మడి గోపాలకృష్ణకు బొల్లిముంత పురస్కారం



**తెనాలి, మేజర్ న్యూస్ :** బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవం శనివారం సాయంత్రం వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎపి నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ కు రంగస్థల విశిష్ట కళా పురస్కారాన్ని, ప్రజా సాహితీ సంపాదకులు కొత్తపల్లి రవిబాబుకు రూ. 25 వేల రూపాయల నగదు పురస్కారాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా చందు సుబ్బారావు నిర్వహణలో జరిగిన సభకు బొల్లిముంత కృష్ణ మాస్టర్ అధ్యక్షత వహించారు. ప్రముఖ శాస్త్రవేత్త చందు సాంబశివరావు, ప్రముఖ సాహితీవేత్త ముత్తేవి రవీంద్రనాథ్, ఏఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అరవ రామకృష్ణ, విజికె ఫౌండేషన్ కార్యదర్శి తుమ్మల కిషోర్ బాబు, డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్, దేవాదాయ శాఖ ఈవో హరిప్రసాద్, నలజాల లోకేష్, మైనేని రాఘవ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

> "పురస్కార గ్రహీత, ప్రజా సాహితీ సంపాదకులు కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ బొల్లిముంత శివరామకృష్ణ నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఆయన ప్రజా రచయిత, ప్రజా కవి అని అన్నారు. కళ, కల కోసం కాదు ప్రజల కోసమని నిరూపించారని కొనియాడారు. ప్రజా సాహితీ శివరామకృష్ణ ఫౌండేషన్ వారు ఆయన పేరిట సదస్సు నిర్వహించాలని సూచన చేశారు."

బొల్లిముంత శివరామకృష్ణ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్న ఫౌండేషన్ నిర్వాహకులు బొల్లిముంత కృష్ణ, చందు సుబ్బారావులను అభినందించారు. బొల్లిముంత శివరామకృష్ణ కాంస్య విగ్రహాన్ని తెనాలిలో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చందు సుబ్బారావు ప్రకటించారు. ఈ సందర్భంగా రంగస్థల విశిష్ట కళా పురస్కార గ్రహీత, ఎపి నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ బొల్లిముంత శివరామకృష్ణ రచనా పటిమ గురించి శోభన్ బాబు,

2లో

## నవులూరులో దర్జాగా డొంక రోడ్డు కబ్జా



వివరాలు 2లో...

- డీకే పట్టా మాటున డొంకరోడ్డు సైతం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు
- వైసీపీ మాజీ ఎంపీ అనుచరుల ఆగడాలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరులో దర్జాగా డొంక రోడ్డు కబ్జా చేశారు. గత కొన్నేళ్ల క్రితమే డొంకరోడ్డును ఆక్రమించి కళ్యాణ మండపం నిర్మించగా.... తాజాగా దాని వెనుక ఖాళీగా ఉన్న స్థలాన్ని సైతం కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేశారు.



వివరాలు 2లో...

## బాలల హక్కులు పరిరక్షణ, ఉల్లంఘనలపై అవగాహన పెంచుకోవాలి

# ఘనంగా 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





మొదటి పేజీ తరువాయి

సమాజానికి స్వచ్ఛంధ సేవ చేయు కొరకు పురుడు పోసుకుం దని తెలిపారు. హోంగార్డ్స్ గత 62సం.లుగా పోలీసులతో ఏమాత్రం తీసిపోని విధంగా సేవలు అందిస్తుండటం అభినందనీ యం. శాంతి భద్రత లు కాపాడటంలో, రాత్రి గస్తీ సమయం లో సిసిటి యన్ యస్ ఆపరేటర్లుగా ఎనలేని కృషి చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో పోలీసుల కంటే హోంగార్డ్స్ పని తీరు ఎంతో ప్రశంసించ తగినది. హోం గార్డ్స్ కవాతు పోలీసుశాఖ క్రమశిక్షణకు మారుపేరని, నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు కొనసాగించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకిత భావంతో పని చేయాలన్నారు. ఎవరికైన ఏదైనా ఉద్యోగ పరమైన సమస్యలు ఉంటే నేరుగా కలవచ్చు అని తెలిపారు. అనంతరం తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 07 మంది హోం గార్డ్లకు ప్రశంసా పత్రాలు అంద జేసారు. హోంగార్డ్స్ పోలీసు లతో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో మరియు నేరాలను అరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని, హోంగార్డ్స్ రాష్ట్రములో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు, పండుగలు, వి.ఐ.పి. & వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందర్భములలో వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పల్నాడు పోలీసు శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న పలు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. పల్నాడు జిల్లా నందు హోంగార్డ్స్ బెనిఫిట్ ఫండ్ ను ఏర్పరచి ఆ ఫండ్ సహాయంతో ఎవరైనా హోంగార్డ్స్ గాయపడిన రూ 20,000, మరణిం చినా తక్షణ సహాయంగా డబ్బులు అందజేస్తు న్నట్లు తెలిపారు. ప్రస్తుతం హోం గార్డ్ యూనిట్ నందు 40 సం.ల పై బడిన వారు ఉన్నా వారికి ఉచితంగా మెడికల్ టెస్ట్ లు నిర్వహించా మని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపా రు. అనంతరం జిల్లా హోంగార్డుల తరపున జిల్లా ఎస్పీ కి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జె వి సంతోష్ , అడిషనల్ ఎస్పీ వి.సత్తి రాజు ,అడిషనల్ ఎస్పీ (క్రైమ్) లక్ష్మీపతి, నరసరా వుపేట ఇంచార్జ్ డి.ఎస్పీ యం.హనుమంతరావు, ఏ.ఆర్. డి.ఎస్పీ గాంధీ రెడ్డి, హోంగార్డ్ ఆర్ఐ యస్.కృష్ణ, యువ రాజ్ ,నరసరావు పేట 1వ పట్టణ సి.ఐ యస్ కె.టి . ఫిరోజ్ ,నరసరావు పేట 2వ పట్టణ సి.ఐ ప్రభాకర్,పోలీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ విధి విధానాలు విడుదల

మొదటి పేజీ తరువాయి

సినీ దర్శకుడు దిలీప్ రాజా స్థానిక మా-ఏపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియమనిబంధనలు తెలియచేశారు. న్యాయపరమైన వివాదాలు రాకుండా కథ తన స్వీయ రచన అని, ఎక్కడనుండి కాపీ చేయలేదని రచయిత ధృవీకరణ పత్రశీను పోటీల్లో పాల్గొనే సంస్థలు పంపించాలన్నారు. కాపీ రైట్ ఉన్న మ్యూజిక్ ట్రాక్స్ ని షార్ట్ ఫిల్మ్ లో రీ రికార్డింగ్ కు ఉపయోగించితే తదుపరి పరిణామాలకు ఆయా ప్రొడక్షన్ యూనిట్లే భాధ్యత వహించవలసి ఉంటుందని దిలీప్ రాజా వివరించారు. ఆర్టిపిషియల్ ఇంటలిజన్స్ ద్వారా రీ రికార్డింగ్ మ్యూజిక్ పొందవచ్చని ఆయన సలహా ఇచ్చారు.చట్టపరమైన సమస్యలు తెచ్చుకోవద్దని ఆయన హితవు పలికారు . గతంలో యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, సోషల్ మీడియాలో ప్రసారం చేసిన షార్ట్ ఫిల్మ్ లు ఈ పోటీలకు అనర్హతగా ప్రకటించడమైనదన్నారు. షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కో కన్వీనర్ దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 15 నిమిషాల నిడివి మించకుండా పెన్ డ్రైవ్ ద్వారా వ్యక్తిగతంగా కానీ రిజిస్టర్ పోస్టులోగానీ మా-ఎపి కార్యాలయం, ఆలపాటి నగర్, సుల్తానాబాద్, తెనాలి 522 202, గుంటూరు జిల్లా చిరునామాకు డిశశీబర్ 25 లోగా పంపించవలసిశీదిగా ఆయన తెలిపారు. ఈ పోటీలు కేవలశీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఔత్సాహిక యువతీయువకులకు మాత్రమే కావటంతో మహిళా కళాకారులు, సాంకేతిక నిపుణులు మినహా అందరి ఆధార్ కార్డులు,ఫోటోలు విధిగా ఎంట్రీ ఫారంకు జతపరచాలని చెప్పారు.మొదటి బహుమతికి 50 వేల రూపాయలు, ద్వితీయ, తృతీయ బహుమతిగా 30వేలు, 20వేలు, కాన్సోలేషన్ బహుమతులకు 10 వేల రూపాయలు అందిస్తామని శ్రీనివాస యాదవ్ తెలిపారు. సమావేశంలో సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, నరేష్ దోనే,పినపాటి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మా- ఏపీ నివాళి అర్పించారు

# బాలల హక్కులు పరిరక్షణ, ఉల్లంఘనలపై అవగాహన పెంచుకోవాలి

మొదటి పేజీ తరువాయి




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు కృషి భవన్ నందు బాలల హక్కులు - పరిరక్షణ, ఉల్లంఘనలు, బాల్య వివాహాలు - నివారణ చర్యల గురించి జిల్లా స్థాయి సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.పి.జి. ప్రసూన, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి, గుంటూరు వారు మాట్లాడుతూ బాలల హక్కులు పరిరక్షించబడాలి అంటే కేవలం ప్రభుత్వం ఒక్కటే పని చేస్తే అయ్యేపని కాదని, వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారం చాలా ముఖ్యం అన్నారు. బాలల హక్కులు ప్రాథమికంగా 4 రకాలుగా వర్గీకరించబడ్డాయి అవి 1. జీవించే హక్కు పిల్లలు ఆరోగ్యంగా, సురక్షితంగా జీవించేలా చర్యలు తీసుకోవడం ఈ హక్కు ముఖ్య ఉద్దేశ్యం అని వీటిలో మంచి ఆరోగ్య సేవలు, పోషణ, నాణ్యమైన నీరు, కుటుంబంతో కలిసి ఉండటం మొదలైనవి ఉన్నాయని 2. రక్షణ హక్కు లైంగిక వేధింపులు, వివక్ష, హింస నుండి రక్షణ కల్పించబడాలి అని దోపిడి వంటి వాటి నుంచి రక్షణ కలిగి ఉండాలని, అలానే 3. అభివృద్ధి హక్కు పిల్లలకు విద్య, సాంస్కృతిక, శారీరక, మానసిక అభివృద్ధికి ఉపకరిస్తూ సరైన వాతావరణం, సాధనాలు కల్పించాలి అని, 4. భాగస్వామ్య హక్కు పిల్లలకు తమ అభిప్రాయాలను తెలియచేయడం, కుటుంబంలో, సమాజంలో కార్యక్రమాలలో పాల్గొనే స్వేచ్ఛా హక్కు పిల్లలకు ఉందన్నారు. అనంతరం సి.హెచ్ విజయ్ కుమార్, జిల్లా బాలల రక్షణ అధికారి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, చట్టరీత్య నేరమని, బాల్య వివాహాలు బాలికల విద్యా, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని, అందువలన బాలల విద్య, భద్రత కోసం అందరం గళం వినిపించాలని కోరారు. అనంతరం క్రాఫ్ స్వచంద సంస్థ డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు గుర్తించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు మొదటి నుండి చివరి వరకు ఉన్న దశల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తర్వాత గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ మెర్సీ జార్జి మాట్లాడుతూ నేడు సమాజంలో బాలికలపై అనేక రకాల వివక్షలు జరుగుతున్నాయని వాటిని అరికట్ట వలసిన బాధ్యత అందరిపై ఉందని, 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాలు లోపు మగ పిల్లలకు వివాహం చేయుట చట్టరీత్యా నేరమని, ఇందుకుగాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలియజేశారు. ఎవరైనా బాల్య వివాహం చేయాలని చూస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, టోల్ ఫ్రీ 112 తెలియజేయాలని సూచించారు. సిస్టర్ విద్యా చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వారు బాల్య వివాహాలు నివారణ కు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో టి. శ్రీవాణి - జిల్లా మిషన్ కోఆర్డినేటర్, జి .ఆరోగ్య ప్రమీల - చైర్ పర్సన్ బాలల సంక్షేమ సమితి, జి . తిరుపతి రావు అవా రాష్ట్ర కోఆర్డినేటర్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, బాలల సంరక్షణ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెనాలిలో బొల్లిముంత విగ్రహం ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

ఊర్వశి శారద, ఎంతో చక్కగా వర్ణించారని చెప్పారు. తెనాలిలో బొల్లిముంత శివరామకృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటుకు రూ. 25 వేల నగదు పురస్కారాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అనంతరం ఫౌండేషన్ తరపున గుమ్మడి గోపాలకృష్ణ, కొత్తపల్లి రవిబాబులకు కళా పురస్కారాలు రూ. 25 వేల నగదు పురస్కారం అందజేశారు. సభా కార్యక్రమానికి ముందు సాయంత్రం నంది పురస్కార గ్రహీత యం సైదారావు బృందంచే జుగల్ బందీ సంగీత కార్యక్రమం నిర్వహించగా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఆలకించారు. అదే విధంగా తెనాలి మండల తహశీల్దార్ కె.వి. గోపాల కృష్ణ శ్రీ కృష్ణ దేవరాయలుగా, విజయవాడ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ (తిమ్మరుసుగా) దర్శకత్వంలో ప్రదర్శించిన భువన విజయం సాహితీ రూపకం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. పలువురు నటీ నటులు తమ తమ పాత్రలకు జీవం పోశారు.



## ముగిసిన మహిళల అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు

**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక జె ఎం జె మహిళా కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల మహిళా వాలీబాల్ పోటీలు శనివారం ముగిశాయి. వివిధ కళాశాల నుండి మహిళా క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీలలో జేఎంజే కళాశాలకు ప్రథమ స్థానం, బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ద్వితీయ స్థానం, బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు తృతీయ స్థానం, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నాలుగవ స్థానం కైవసం చేసుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు రోటరీ క్లబ్ వైకుంటపురం అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణచంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ శాంత తదితరులతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈదర పూర్ణచందు మాట్లాడుతూ క్రీడా పోటీల వల్ల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ శాంత మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆనందాన్ని నాయకత్వ లక్షణాలను కలుగజేస్తాయని ఆమె అన్నారు. ఈదర పూర్ణచంద్, సెలక్షన్ కమిటీ సభ్యులు గౌరీశంకర్, సుపీరియర్ సిస్టర్ ఏమీలో, సిస్టర్ ప్రకాశమ్మ తదితరులు క్రీడాకారులను అభినందించారు. సెలక్షన్ కమిటీ సభ్యులు విశ్వవిద్యాలయ పరిశీలకులు గౌరీ శంకర్,డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ ప్రీతి ప్రకాష్ లు విచ్చేసి ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు చెన్నై ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో జరగనున్న టోర్నమెంట్ లో పాల్గొని బృందాన్ని సెలెక్ట్ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నవులూరులో దర్జాగా డొంక రోడ్డు కబ్జా

మొదటి పేజీ తరువాయి

వైసీపీకి చెందిన ఓ మాజీ ఎంపీ అనుచరులే ప్రధాన సూత్రధారులుగా అక్రమ కట్టడాలు యధేచ్చగా సాగిస్తోన్నారు. మహిళ పేరుతో పాటు వారి పేర్లతో పక్క సర్వే నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేయించుకుని సర్వే నెంబరు 224 డొంకరోడ్డులో పాగా వేశారు. నవులూరు పోతురాజు చెరువు సమీపంలోని సర్వే నెంబరు 224 సర్వే నెంబరు 777/4 లోని డొంక రోడ్డు కాల క్రమేణా కబ్జాకు గురైంది. గత మూడేళ్ల క్రితం కళ్యాణ మండపం నిర్మించగా తాజాగా దాని వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో గత కొన్ని నెలల క్రితం భవన నిర్మాణం చేపట్టారు. అప్పట్లో సమాచారం అందుకున్న నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే కొన్ని రోజులు మౌనం వహించిన ఆక్రమణదారులు ఇటీవల తిరిగి అదే స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు.మరో మారు అక్రమ నిర్మాణాల కూల్చివేతనవులూరులో డొంక రోడ్డు ను ఆక్రమించి ప్రహరీగోడ ను నిర్మిస్తున్నారని సమాచారం అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం అక్రమ నిర్మాణాలను ప్రొక్లెయిన్ తో తొలగించారు. సర్వే నెంబర్ 224లో సుమారు రూ. 25 కోట్ల విలువైన 5.13 ఎకరాల భూమి సీఆర్డీఏ పరిధిలో ఉంది. అయితే ఓ మహిళ గత మూడేళ్ల క్రితం డొంక రోడ్డుతో పాటు సీఆర్డీఏ స్థలాన్ని సైతం ఆక్రమించి ఏకంగా ఫంక్షన్ హాల్ నిర్మించడం విశేషం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పొట్టీ పెట్టినట్లుగా వ్యవహరిస్తోన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీఆర్డీఏ స్థానంలో అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చిరు వ్యాపారులకు తోపుడు, టిఫిన్, బండ్లు అందజేత

**– మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**




**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో చిరువ్యాపారం చేసుకునే పలువురికి శనివారం టిఫిన్, తోపుడు, రిక్షా బళ్లు అందజేశారు. కాజ గ్రామానికి చెందిన మెట్టెల శ్రీనివాసరావు, రావి రమాదేవిలకు టిఫిన్ బళ్లు అందజేశారు. ఎర్రబాలెం గ్రామానికి చెందిన కొమ్మా రమాదేవికి టిఫిన్ బండి, నవులూరు గ్రామానికి చెందిన షేక్ షఫీక్ అలీకి తోపుడు బండి, మంగళగిరి పట్టణం 21వ వార్డుకు చెందిన గుండిమెడ రామారావుకు రిక్షా బండి, 1వ వార్డుకు చెందిన రెబ్బా మాణిక్యంకు, 3వ వార్డుకు చెందిన సుంకర కుమారికి టిఫిన్ బళ్లు అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన తోపుడు బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతుల మీదుగా బళ్లు అందజేయించారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చిరువ్యాపారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, పీఏసీఎస్ చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, నీలం అంకమ్మరావు, కుక్కమళ్ల విక్రంబాబు, వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, పేరం ఏడుకొండలు, యలమంచిలి పద్మజ కొల్లూరి బుజ్జి, పప్పుల శంకర్, చిలకలపూడి శేషగిరి,కొల్లి వెంకటరావు,కట్టెపోగు ముత్తయ్య,రుద్రు శ్రీనివాసరావు,తోట శ్రీనుబాబు, మర్రి ఏసుబాబు, కొత్త శ్రీనివాసరావు, షేక్ సైదాబి, తులసూరి శ్రీనివాసరావు, ఆర్యుల గోపురాజు, పోతురాజు శ్రీనివాసరావు, బుకే సురేష్ కుమార్, గోగుల సురేష్ కుమార్, పల్లబోతుల శివసాయికుమార్, చింకా కోటేశ్వరరావు, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్, దానబోయిన శివశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చూపిన సమానత్వ సాధనకు పోరాడాలి

### కులవ్యవస్థ నిర్మూలన కోసం పోరాట సమితి పిలుపు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) గుంటూరు జిల్లా కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జొన్నకూటి నవీన్ ప్రకాష్ అధ్యక్షత వహించారు. కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రిఆయన మాట్లాడుతూ "అంబేద్కర్ రాజ్యాంగం మనకు కేవలం ఒక పాలనా పుస్తకం కాదు, అది దళితగ్రామీనపేద ప్రజలకు సమాన హక్కుల భరోసా. నేడు కులవివక్ష ఇంకా అనేక రూపాల్లో కొనసాగుతూనే ఉందన్నారు.రాజ్యాంగ చర్చా వేదిక నాయకులు హరి మాట్లాడుతూ "రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులను రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత. కులంగా తక్కువ చేసిన చరిత్రను అంబేద్కర్ విచ్ఛిన్నం చేశారు. సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి నళినీ కాంత్ మాట్లాడుతూ "అంబేద్కర్ చూపిన దారి కేవలం దళితుల కోసమే కాదు, శాస్త్రీయలోకాయుక్త భారత సమాజం కోసం. పేదల భూములు, హక్కులు, గౌరవం కోసం పోరాటాల్లో అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్. కోటేశ్వరరావు, కె. శ్రీనివాసరావు, కృష్ణకాంత్, అనురాధ, పద్మ, ఖాసీం, నికల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్‌లకు త్వరగా దరఖాస్తు చేయాలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ ల అక్రిడిటేషన్ లకు అర్హులైన జర్నలిస్ట్ లుత్వరగా దరఖాస్తు చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్.జె.డి) టి. కస్తూరి కోరారు. శనివారం గుంటూరు సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ సందర్శనకు విచ్చేసిన ఆర్.జె.డి మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అక్రిడిటేషన్ ప్రక్రియను వివరించారు. డిసెంబరు 15 నాటికి దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి అక్రిడిటేషన్ లు జారీ చేయుటకు సిద్ధంగా ఉండాలని సంచాలకులు ఆదేశించి ఉన్నారని తెలిపారు. ఈ మేరకు అన్ని జిల్లాల్లో వేగవంతం చేయడం జరిగిందని చెప్పారు. అన్ని మీడియా యాజమాన్యాలు తమ సంస్థలో పనిచేస్తున్న జర్నలిస్టుల జాబితా అందజేసి సహకరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులు తమ పేరును ప్రైజు://ఎవంఖుతీవశ్రీఫ్ఆశీఅం.ఖజు.స్రశీజ.అఅ వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని, దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. జి.టి.పి.ఎల్ నెట్ వర్క్ లో వార్తలు ప్రసారం చేస్తున్న లోకల్ ఛానెల్ లకు, ఎం.ఎస్.ఎం.ఇ లుగా నమోదు చేసుకున్న ఛానెల్ లకు అక్రిడిటేషన్ ల మంజూరుకు అవకాశాలపై కొంత మంది మీడియా ప్రతినిధులు కోరగా, సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల కార్యాలయంలో సంబంధిత అర్జీలు సమర్పించాలని, దానిపై వచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. అక్రిడిటేషన్ ల ప్రక్రియలో భాగంగా అందుకున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, డివిజనల్ పి.ఆర్.ఓ జె. శ్యామ్ కుమార్, వివిధ సంస్థల మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెల్లటూరు వాటర్ ట్యాంకులు పరిశీలించిన ఇంజనీర్ బృందం




**బొల్లాపల్లి మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండల వెల్లటూరు గ్రామంలో చెంచు కాలనీలో ఎంపీపీ స్కూల్ వద్ద ఉన్నటువంటి వాటర్ ట్యాంకును పరిశీలించడానికి ఇంజనీర్స్ వచ్చి దాన్ని పరిశీలించడం జరిగింది వాటర్ ట్యాంక్ బాగా పాతగా ఉండటం వల్ల దాని నుంచి పెచ్చులు ఊడుతున్నాయని అక్కడున్న ప్రజలకు దాని వల్ల చాలా ఇబ్బందులుగా ఉందని ప్రజలు దాని నిమిత్తం కంప్లైంట్ ఇవ్వడంతో దాని నిమిత్తం పరిశీలించడానికి ఇంజనీర్స్ వచ్చి పరిశీలించి వెళ్లడం జరిగింది.

# అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రతిపల్లెకు చేరాలి

**– మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్**



ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ : దేశ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం పల్లె పల్లెకు చేరాలని, ఆయన సిద్ధాంతాల అమలకు యువత ముందుకు రావాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గోదా జాన్ పాల్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద భీమ్ జై జీవన్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ చైర్మన్ కందుల సుబ్బారావు (జార్జ్), ప్రధాన కార్యదర్శి రుద్రపాటి రామకృష్ణ లు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ... మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్, భారత రాష్ట్ర ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ ల విగ్రహాల ఏర్పాటు అభినందనీయమన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ స్ఫూర్తి కొనసాగాలన్నారు. మాజీ ఎంపీపీ పచ్చల నాగేశ్వరరావు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గాలు రాజ్యాధికారం వైపు అడుగులేసేందుకు విద్య అనే ఆయుధాన్ని ఉపయోగించు కోవాలన్నారు. విద్య ఉద్యోగాల కోసం మాత్రమే కాదని విజ్ఞానం, చైతన్యం, విముక్తి,సమానత్వాన్ని అందిస్తుందన్నారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు నాము శ్రీకాంత్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నాము పరమేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధిర రామ్మోహన్ రెడ్డి,చాగంటి వారి పాలెం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, బీసీ నాయకుడు రామలింగయ్య ,మాల మహానాడు మండల అధ్యక్షుడు చావ చందు,మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ నెలటూరి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

**తెనాలి, మేజర్ న్యూస్:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు తెనాలిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బిఎస్ఎ సర్కిల్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రముఖ న్యాయవాది బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ పిల్లి పాల్ రవీంద్ర విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులను కల్పించారని కొనియాడారు. అంబేద్కరైట్ ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి యంద్రపాటి అశోక్ కుమార్ మాట్లాడుతూ పేద బీద బిక్కి బడుగు బలహీన దళిత గిరిజన బహుజన మైనారిటీ అణగారిన ప్రజలకు సామాజిక న్యాయం జరగాలని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సోదరభావం వలనే ప్రజాస్వామ్యంలో అసమానతలు తొలగుతాయని అంబేద్కర్ భావించారన్నారు. సామాన్యుడికి న్యాయాన్ని దగ్గర చేశారని కొన్ని ముఖ్యమైన ప్రాథమిక హక్కులుగా కలిగిన ఆర్టికల్స్ ను కొనియాడారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను తొలగించాలని రాజ్యాంగం ద్వారా ప్రజలకు హక్కులు ప్రసాదించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ కారుమంచి రవి కుమార్ మాట్లాడుతూ సమాజం డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను అర్థం చేసుకుని సమాజ అభివృద్ధి కోసం కృషి చేసి ఆర్థిక ప్రగతి సాధించి ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని చెప్పారు. కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గడ్డేటి సుందర్ సునీల్ కుమార్, సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ పిల్లి విజయ భాస్కర్, గాలి రవి కుమార్, రిటైర్డ్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ రాయపూడి వెంకటేశ్వర రావు, రిటైర్డ్ టీచర్ దూబా సందీప్, రిటైర్డ్ టీచర్ జనకధ పితామహులు మేకతోటి ప్రభాకర్ రావు, బొనిగల ప్రదీప్, గోళ్ళ నాగరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మేడిపల్లి సుందర్ రావు, శెట్టిపల్లి వరుణ్ దేవ్, గల్లా దేవదానం మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఇల్లు, ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించండి

**– ప్రభుత్వ చీఫ్ విప్ జీవి**



వినుకొండ మేజర్ న్యూస్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన – ఎన్టీఆర్ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు ప్రక్రియ సోమవారంతో ముగుస్తుందని వినుకొండ నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు అర్హులైన ప్రతి ఒక్క పేదవానితో దరఖాస్తులు చేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు కూటమి ప్రభుత్వం "అందరికీ ఇల్లు" పథకాన్ని అమలు చేసి సొంత ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివేషన స్థలాన్ని కేటాయిస్తుందని తెలిపారు. సొంత ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 2.50 లక్షల వరకు ప్రభుత్వం సాయం అందిస్తుందని, అర్హులైన పేదలు గ్రామ సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసేందుకు సచివాలయాలకు వెళ్లిన సమయంలో దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయమని ఎవరైనా సచివాలయ సిబ్బంది నిరాకరిస్తే వెంటనే తమ దృష్టికి, లేదా చీఫ్ విప్ కార్యాలయం సిబ్బంది దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకొని పెట్టిన దరఖాస్తు నమోదు చేయించడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారు కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** స్వర్గీయ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా గుంటూరులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద వారికి బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు డా . దారా అంబేద్కర్ ఘన నివాళులు అర్పించడం జరిగింది. చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో బిఆర్ అంబేద్కర్ సేవలను కాంగ్రెస్ గవర్నమెంట్ గుర్తించలేదు, గౌరవించలేదు. 2014 తర్వాత భారతీయ జనతా పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత అంబేద్కర్ కి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లటం, పేద బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవ తెలియజేసి వారికి భారతరత్న ప్రధానం చేయటం ,నాగపూర్ లో పంచతీర్థ లు ఏర్పాటు చేసి అంబేద్కర్ సేవలను ప్రపంచవ్యాప్తంగా ఎనలేని ఖ్యాతిని తెలియజేసింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శులు బొక్క నరసింహారావు, మహా లక్ష్మయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, ఈదర శ్రీనివాసరెడ్డి, కుక్కెర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్ ,బజరంగ్ రామకృష్ణ, దేస సత్యనారాయణ ,మార్తా నరేంద్ర, నారాయణరెడ్డి, గాయత్రీ బెహరా, కత్తిమేరీ సరోజిని, రేణుక, విమలాదేవి , లక్ష్మీనారాయణ ,సురేష్ జైన్, వెంకటరమణ ,సాధు రామకృష్ణ ,గ్రంధి ప్రార్ధసారథి, రాజా ఏ సుబ్, యశ్వంత్ లఖారా, పార్టీ కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# 75త్యాళ్ళూరు పాఠశాలలో సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకలు







**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాకవి సుబ్రమణ్య భారతి జయంతి సందర్భంగా జరుగుతున్న "భారతీయ భాషా ఉత్సవ్"2025 -మెనీ లాంగ్వేజెస్ వన్ నేషన్ అనే థీమ్ తో కొనసాగుతున్నాయి. మొదటి రోజు గురువారం "లాంగ్వేజ్ ట్రీ డిస్ప్లే మరియు లాంగ్వేజ్ హెరిటేజ్ వాల్" అనే అంశంలో విద్యార్థులు భారతీయ భాషల వైవిధ్యాన్ని దృశ్య ప్రదర్శనల ద్వారా ప్రదర్శిస్తారు, ప్రతి భాష యొక్క చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతను అవగాహన చేసుకున్నారు. రెండో రోజు శుక్రవారం "పోయిట్రి ఎక్రాస్ లాంగ్వేజెస్ మరియు మ్యూజిక్ త్రూ లాంగ్వేజెస్" అనే అంశం మీద విద్యార్థులు రకరకాల కృత్యాలు చేశారు. బహుళ భాషలలో కవితా పఠనాలు మరియు సంగీతం ద్వారా భాషా వ్యక్తీకరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. శనివారం "ఫెస్టివల్ ఆఫ్ మెనీ టంగ్స్ మరియు వాయిస్ ఆఫ్ లాంగ్వేజ్ పాడ్కాస్ట్" అనే అంశంలో విద్యార్థులు తమ భాషా అనుభవాలను పంచుకోవడానికి డిజిటల్ పాడ్కాస్ట్లో పాల్గొంటూ ప్రాంతీయ పండుగలు మరియు సాంప్రదాయాల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ "భారతీయ భాషా ఉత్సవ్" ఈ నెల 11వరకు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాస రెడ్డి,లాంగ్వేజ్ టీచర్స్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం




వినుకొండ మేజర్ న్యూస్వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వారి కార్యాలయం నందు పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి మరియు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించి, ఆపరేషన్ చేయించుకున్న వారికి మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. పరీక్షించి వారిలో 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి 70 మందికి ఉచితంగా మందులు మరియు కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవి ఆంజనేయులు-లీలావతి దంపతులు అందిస్తున్న సేవ కార్యక్రమం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది దర్శి వెంకటేశ్వరరావు దిలీప్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్ట్ ఎక్స్ పో

**పెదకాకాని మేజర్ న్యూస్ :** వివాది స్కూల్ నందు 6 నుండి 9వ తరగతి విద్యార్థులు నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్ పో విశేషంగా ఆకట్టుకుంది. పేరెంట్స్ టీచర్ మీటింగ్ సందర్భంగా నిర్వహించిన ఈ ఎక్స్ పో లో విద్యార్థులు వారి అభ్యసించిన అంశాలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించారు. విభిన్న రీతిలో అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు ప్రాజెక్టులను రూపొందించి వారి తల్లిదండ్రులకు వివరించారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఐఐటి స్థాయి పజిల్స్, ఫిజిక్స్ లో సౌండ్ వేవ్స్, సోషల్ సబ్జెక్ట్ నమూనాలు, తెలుగు భాషలో రామాయణ భాగవత ఇతిహాసాలు, ఇంగ్లీష్ హిందీ తెలుగు లాంగ్వేజ్ లో బ్రెయిన్ మెమొరీ పవర్ గేమ్స్, ఫిజిక్స్ విభాగం లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రాజెక్టు ఎక్స్ పో లో పాల్గొన్న తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతిని వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్ టి కమాండర్ కే శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సిహెచ్ సరళ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జ్యోతి మెటిల్డా, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అంబేద్కర్

**– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు**

**తెనాలి, మేజర్ న్యూస్:** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన ఘనత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ కు దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ధారా రామకృష్ణ, పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు తదితరుతో కలిసి ముత్యం శెట్టి పాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందు సాంబశివుడు మాట్లాడుతూ కొలంబియా విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రం అభ్యసించి అనేక దేశాలు తిరిగి ఆయా దేశాల్లో ఉన్న రాజ్యాంగంలోని లోపాలను పరిశీలించిన అనంతరం భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని అన్నారు. భారతదేశంలో దళితులు ముఖ్యమంత్రులుగా పనిచేసారని, నేడు నరేంద్ర మోడీ, ద్రౌపతి మురుము వంటి వారు అత్యున్నత పదవులు నిర్వహిస్తున్నారంటే ఆనాడు అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగ ఫలితమేనని అన్నారు. ఓట్ల కోసం కొన్ని రాజకీయ పార్టీలు ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నాయి తప్ప ఆయన ఆశయాలను పాటించడం లేదని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లిన నాడు ఆయనకు ఘనమైన నివాళి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోని అన్ని వర్గాలను సమానంగా చూసిందని, నేడు అధికారులు ఉన్న బిజెపి పార్టీ గుజరాత్ పారిశ్రామికవేత్తలకు మాత్రమే లబ్ది చేకూరే విధంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధారా రామకృష్ణ మాట్లాడుతూ పేదరికంలో ఉన్న అంబేద్కర్ కు. భీమ్ రావ్ అనేవారు ఉన్నత చదువులు చదివేందుకు సాయం అందించారని, అంబేద్కర్ పేరుకు ముందు భీమ్ రావ్ చేర్చుకున్నారని గుర్తు చేశారు. బ్రిటిష్ వారి పాలన మాదిరిగా బిజెపి ప్రభుత్వం నియంత్రత ధోరణి అవలంబిస్తుందని, చట్టాలను వారే చేస్తూ అవే చట్టాలను వారే రద్దు చేయడం. సోచనియమన్నారు. బిజెపి ప్రభుత్వం అభద్రతాభావంతో పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకు వెళుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారకాతిరుమల తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నందకిషోర్‌కు ఐఎంఏ రాష్ట్ర ఉత్తమ అధ్యక్షుని జాతీయ అవార్డు



**గుంటూరు కలెక్టరేట్ మేనేజర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షునిగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, వైద్యుల సమస్యల్ని తెలుసుకొని ,పరిష్కారం కు కృషి చేయడం ,రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రజారోగ్య పరిరక్షణ చర్యలలో పాలు పంచుకోవడం వంటి సేవలకు గాను 2024- 2025 సంవత్సరంకు ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుని అవార్డు ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ కు లభించింది. ఈ మేరకు ఐఎంఏజాతీయ కార్యాలయం ఢిల్లీ నుండి సమాచారం వచ్చింది. ఈ అవార్డును ఈనెల 27, 28 తేదీలలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో నిర్వహించే ఐఎంఏ జాతీయ సదస్సులో ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ నందకిషోర్ అందుకోనున్నారు. తనకు జాతీయఅవార్డు లభించిన సందర్భంగా రాష్ట్ర వైద్యులందరికీ డాక్టర్ నందకిషోర్ కృతజ్ఞతలు తెలిపారు .జాతీయ అవార్డు కు ఎంపిక కావడం పట్ల ఐఎంఏ పూర్వ అధ్యక్షులు డాక్టర్ నాగెళ్ల కిషోర్, సిజిపి డైరెక్టర్ డా. ఎం.ఫర్నికుమార్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం సుభాష్ చంద్రబోస్ ,ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.బాలరాజు ,ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ ,డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు తదితరులు అభినందనలు తెలిపారు. గుంటూరు బ్రాంచ్ కి చెందిన డాక్టర్ నందికిషోర్ కి ఈ అవార్డు లభించడం పట్ల ఐఎంఏ గుంటూరు శాఖ ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ టీ . సేవ కుమార్ , పూర్వఅధ్యక్షులు డాక్టర్ వై. సుబ్బారాయుడు, కార్యదర్శి డాక్టర్ బి .సాయికృష్ణ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం. శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి, బ్రాంచ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## గురజాల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**గురజాల మేజర్ న్యూస్ :** ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా గురజాల నియోజకవర్గ గురజాల మండల పరిధిలో ఎమ్మార్పీ ఎస్గురజాల నియోజకవర్గ గురజాల మండల పరిధిలో MRPS & MSP ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి దానికి ఘన నివాళులు అర్పించి నినాదాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాతంగి సత్యానంద మాదిగ మరియు గురజాల మండల ఇన్చార్జి ఆలేటి రమేష్ మాదిగ దాచేపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్ మాదిగ దాచేపల్లి టౌన్ అధ్యక్షుడు అమర్దీప్ మాదిగ వేల్పుల కిషోర్ మాదిగ కలవేల మహేష్ మాదిగ మరియు ఎస్ పుంగ రాంబాబు మాదిగ గనుపెల్లి శ్యామ్ కత్తి ప్రసంగి అడ్వకేట్ కత్తి చలం రాజు కొత్తపల్లి యోహాన్ ఎ సు పోగు రాంబాబుఈ కార్యక్రమంలోకి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కమీషనర్



**తెనాలి మేజర్ న్యూస్ :** పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కమీషనర్ రామ అప్పలనాయుడు శనివారం పరిశీలించారు. 25వ వార్డులోని పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. 2వ వార్డు నందు జరుగుతున్న రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. 4వ వార్డులో శ్మశాన వాటిక పరిసరాల్లో జరుగుతున్న రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అడుసుమల్లి వారి వీధిలో జరుగుతున్న కాలువ నిర్మాణాన్ని ఇంజనీరింగ్ విభాగంతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు.

## ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి



**తెనాలి మేజర్ న్యూస్ :** మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు పేర్కొన్నారు. పట్టణంలో మహిళలకు అందిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. శిక్షణ పొందు తున్న మహిళలతో ప్రత్యక్షంగా సంభాషించారు. పట్టణంలోని మహిళా మండలి భవనం, చిన్నరావూరు కమ్యూనిటీ హాల్, కొత్తమాసు తులసి దాస్ కమ్యూనిటీ హాల్, ఎన్.టి.ఆర్ కమ్యూనిటీ హాల్ తదితర ప్రాంతాల్లోని శిక్షణ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి పెంపొందించేందుకు శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా నివాళులు

### – బహుజన సమాజ్ పార్టీ నాయకులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి నాగ వంశీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బహుజన రాజ్యం స్థాపిస్తామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్నా సమానత్వం బహుజన్ సమాజ్ పార్టీ ఆయన కలలను నెరవేరుస్తుందని రానున్న ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ మనువాద, పెత్తందారి, అగ్రకుల పాలకులను ఓడిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు జీ. స్టీఫెన్ బాబు, పట్టణ నాయకులు పూనూరి జాన్సన్, సంపెంగులు మరియబాబు, వట్టి కోట శివప్రసాద్, సంపెంగల ప్రేమ్, దాసరి గణేష్ కొమ్ము అభి వర ప్రసాద్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి, ఆశయాల బాటలో కూటమి ప్రభుత్వం

- టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి
- అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, దళితులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ సంస్కరణలకు ఆద్యుడని మంగళగిరి టీడీపీ నాయకులు కొనియాడారు. శనివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెస్సెస్ భవన్ నుంచి ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనార్ బాబు, తోట పార్థసారథి, మున్నంగి శివ శేషగిరిరావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, విన్నకోట శ్రీనివాసరావు, ప్రేమ్ కుమార్, మాజేటి సూర్య వేణుగోపాల కృష్ణ శ్రేష్ఠి, దిడ్ల సత్యనందం, షేక్ సుభాని, యాడ్లూరి కోటేశ్వరరావు, గోశాల రాఘవ, కొదమల సైమన్, నక్కా రాజశేఖర్, గోవాడ దుర్గారావు, సుఖమంచి గిరిబాబు, తురకా వీర శేఖర్, చింతా వెంకటేశ్వరరావు, మోరంపూడి నాగేశ్వరరావు, ఈపూరి పెద్దబ్బాయి, జంజనం వెంకట సుబ్బారావు, పేరం శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, గోవాడ రవి, షేక్ ఆరిఫ్, షేక్ అన్వర్, విజయానంద్, నంబూరి రవి, రుద్ర శ్రీను, తోట కరుణ్ కుమార్, బూసి గోవింద్, వంగర సదా, వంగర లక్ష్మయ్య, వల్లభనేని భార్గవ్, సయ్యద్ ఖదర్, దాసు, కొత్త శ్రీను, తోట శ్రీను, కొప్పూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో...

భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళగిరి బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు బిట్ర శివన్నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, మాజీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తుళ్ళిమిల్లి రామకృష్ణ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కె. రాకేష్ జీ, జిల్లా కార్యవర్గ సభ్యులు టంకశాల ఈశ్వర్ నాయుడు, కాండ్రు భాను కిషోర్, తాడేపల్లి రూరల్ కన్వీనర్ మేకల లక్ష్మణ్ జీ, పట్టణ కార్యదర్శి పిల్లి నాగేశ్వరరావు, బీజేవైఎం మండల కన్వీనర్ జన్జనం కార్తీక్, పట్టణ కోశాధికారి సంగేపు రామ మల్లేశ్వరరావు, నందం యశోద కుమార్ బాబు, అద్దంకి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు తాటిపాముల సాంబశివరావు, శంకర్ నారాయణ, స్వామి నాయుడు, జొన్నాధుల కృష్ణ, జె. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో....

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు జన్జనం వరప్రసాద్, రామారావు, నాగేశ్వరరావు,సైదేశ్వర రావు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో....

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మంగళగిరి గౌతమ్ బుద్ధ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి, మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిత్ర పటానికి మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకురాతి రాజేష్, బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, నాలి వెంకటకృష్ణ యాదవ్, అమరా నాగయ్య, తాడిబోయిన శివ గోపయ్య పాల్గొన్నారు.

### ఆత్మకూరులో...

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో పంచాయతీ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఏపీ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు తాడి వెంకట్రావు,టీడీపీ మండల ఉపాధ్యక్షులు కొమ్ము సుకుమార్, గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మ నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి జాలాది విజయేందర్ రావు, పంతగాని మరియదాసు, జాలాది నవీన్,బొమ్ము సాంబిరెడ్డి, జాలాది ప్రభుదాసు, మేరీగా ఏసుదాసు, జాలాది ప్రేమ చంద్, ముసలా పకీరయ్య, మల్లవరపు సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక ఎండిఓ కార్యాలయంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తదుపరి జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీ. కోట నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతతె కాక నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కూల్చాలని కుల నిర్మూలన కోసం అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటమే కాక దళిత పేద ప్రజలకు ఆర్థిక, రాజకీయ రిజర్వేషన్లు సాధించి సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయనను స్మరించుకోవడం అంటే ఆయన చూపిన మార్గంలో కుల నిర్మూలన కోసం కృషి చేయడమే అని ఆయన అన్నారు. స్థానిక ఎస్ఐ సమీర్ బాషా మాట్లాడుతూ పేదలకు ఓటు హక్కు కల్పించిన మహా నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారి రామకోటయ్య, ఎంపీడీవో మాధురి, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్, రాంబాబు నాయక్, బి సునీల్, జి.సునీల్ ఎం అంజి నాయక్, ప్రసంగించడం జరిగింది. అలాగే కార్యక్రమంలో రవి నాయక్, రామకృష్ణ నాయక్, వి. బర్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు




**వినుకొండ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వినుకొండలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీ యాదవ్ మాట్లాడుతూ "అంబేద్కర్ గారు అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయమైనది. ఆయన చూపిన మార్గంలో పయనించడం మనందరి బాధ్యత, "అని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను నిజం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారనీ, అదే విధంగా, వినుకొండ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అంబేద్కర్ చూపిన మార్గంలోనే నడుస్తూ, నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్నారు," అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యాదవ కో-డైరెక్టర్ బత్తుల గోవిందరాజులు, తెలుగుదేశం పార్టీ (పట్టణ) అధ్యక్షుడు బొంకురి రోశయ్య, వినుకొండ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు యోగేశ్వరరావు, మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గార్నెపూడి ఈశ్వరయ్య,దాసరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయిన జగన్ వ్యవహారశైలి మారలేదు

## -ఎమ్మెల్యే యరపతినేని



దాచేపల్లి, మేజర్ న్యూస్: అధికారం కోల్పోయిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యవహారశైలి లో మార్పు రాలేదని పల్నాడు జిల్లా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.శనివారం దాచేపల్లి పట్టణం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యం తో ఉన్న పార్టీ కార్యకర్తలను పరామర్శించిన ఆయన అనంతరం దాచేపల్లి, నారాయణపురం లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై విమర్శలు గుప్పించారు.ఈ ప్రపంచంలో తప్పులను కూడా సమర్ధించే ఏకైక వ్యక్తి జగన్ అని యరపతినేని ఎద్దేవా చేశారు.అందుకనే 151 సీట్లు నుండి 11 సీట్లు కు పడిపోయాడ న్నారు.ప్రపంచం లోనే ప్రసిద్ది గాంచిన అత్యంత పవిత్రమైన తిరుపతి దేవస్థానం లోని పరకామణి లో దొంగతనం జరిగితే అదేదో చిన్న దొంగతనం గా జగన్ చెప్పడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఉన్న నాయకులందరూ కుంభకోణాల్లో ఉన్నవారేనని యరపతినేని విమర్శించారు.ఒకరు లిక్కర్, మరొకరు మైనింగ్ ఇలా ప్రతి దాంట్లో వైసిపి నాయకులు కోట్ల రూపాయలు నిధులు దోచుకున్నారన్నారు.మూడు పార్టీల ఆధ్వర్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ధ్వంసమైన వ్యవస్థలను చంద్రబాబు సరిదిద్దుకుంటే జగన్, వైసిపి నాయకులకు మింగుడు పడటం లేదని యరపతినేని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గురజాల నియోజకవర్గం లో గ్రామాల వారీగా అభివృద్ధి చేయటం జరుగుతుందని ఈ మేరకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి తో వచ్చే ఎన్నికల నాటికి వైసిపి కనుమరుగవటం ఖాయమని యరపతినేని స్పష్టం చేశారు.విలేకరుల సమావేశం లో పార్టీ నాయకులు బొమ్మిరెడ్డి నారాయణ, అక్కినపల్లి బాలయ్య, తంగెళ్ల శ్రీనివాసరావు, తోట వెంకటేశ్వర్లు, పగడాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - దాచేపల్లి మునిసిపల్ కార్మిక సంఘం

దాచేపల్లి, మేజర్ న్యూస్: చాలా కాలం గా పెండింగ్ లో ఉన్న మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దాచేపల్లి నగర పంచాయతీ కార్మికులు మున్సిపల్ అధికారికి శనివారం వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులందరికి రిటైర్మెంట్ బెనిఫిట్లు కల్పించాలని, పెరిగిన నిత్యావసర ఖర్చుల మేర జీతాలు పెంచాలని, పెండింగ్ బకాయిలు అందించాలని, పట్టణ జనాభా దృష్ట్యా కార్మికుల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేసారు. సానుకూలంగా స్పందించిన అధికారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయ రాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు తెలగపల్లి శ్రీనివాసరావు, మునిసిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తిగా.. బడుగు బలహీన వర్గాలను బలోపేతం చేద్దాం



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు డా " అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలు వేసి ఘనంగా నివాళు లు అర్పించిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రపంచంలో అతి పెద్ద ప్రజా స్వామ్యదేశంగా భారతదేశాన్ని రూపశిల్పిచేసి ఈరోజు ప్రమోకని అంటే ఇండియా ప్రజాస్వామ్యం అంటే ఇండియాలోనే ఉంది మరి ఎక్కడా లేనటువంటి విధంగా గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి దాకా.. సర్పంచ్ నుంచి రాష్ట్రపతి దాకా.. వ్యవస్థలన్నీ ఎలా ఉండాలి, ఎస్ సీ, ఎస్ టీ, బీసీ, మైనార్టీ వర్గాలు రాజ్యాంగపరంగా హక్కులు ఏ విధంగా కల్పించాలి, సంక్షేమ కార్యక్రమాలు ఎలా రావాలి ఇవన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారు. 2019 - 2024 మధ్య వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాదని వాళ్ళ తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరచాలని చూశాడు. మొన్న పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలలో ఓడిపోయిన తర్వాత కూడా వీళ్ళ ప్రవర్తనలో మార్పు రాలా.. పల్నాడు నుంచి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరుస్తామని ఫ్లెక్సీలు పెట్టారు. రఫా..రఫా..నరుకుతామని ఫ్లెక్సీలు పెట్టారు. పులివెందులలో, ఒంటిమిట్టలో మీరు అమలపరచాల్సింది రాజారెడ్డి రాజ్యాంగంకాదు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు పరచాలని ప్రజలు నిరూపించారు. ప్రమోక్రసిలో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాస్వామ్య పరిధికి లోబడి పని చేయాలి ఎవరైనా.. నా సొంత రాజ్యాంగాన్ని అమలుపరుస్తానంటే కుదరదు. రాజ్యాంగ నిర్మాత ఒక్కరే అంబేద్కర్ , ఇండియాలో అమలు పరచాల్సిందే.. మన నియోజకవర్గంలో కూడా ఎవరైతే బడుగు బలహీన వర్గాలు ఉన్నారో .. ఆర్థికంగా వెనకబడిన వారు ఉన్నారో.. వారందరినీ బలోపేతం చేయడానికి అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ దమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ తురక వీరస్వామీ, డా " వునం నాగ మల్లిఖార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవోగా స్వామి నాయక్




పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండల డిప్యూటీ ఎంపీడీవో (మండల జి.ఎస్. డబ్ల్యు.ఎస్. అధికారి) గా కె. స్వామి నాయక్ ఉద్యోగోన్నతి పొంది, శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తనకి ఈ పదోన్నతి లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో నాగరాజాకుమారి, సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

# అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కొట్టె కిరణ్



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టె కిరణ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దళితులు సహా దేశ ప్రజలు ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం వెనుక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి, ఆయన రాసిన పటిష్ఠ రాజ్యాంగమే కారణమని పలు వురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ మాలధారణ పోస్టరు ఆవిష్కరణ



దాచేపల్లి, మేజర్ న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ కార్యక్రమం ఈ నెల 15 వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం పల్నాడు జిల్లా దాచేపల్లి లో తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ప్రచార సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అన్నం సైదులు స్వామి మాలధారణ పోస్టర్ ను అమ్మవారి భక్తులతో కలసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు తోక కృష్ణ స్వామి అమ్మవారి మాలధారణ విశిష్టత ను తెలిపారు.ఈ నెల 15 తేదీ నుండి ప్రారంభమై 21 వ తేదీన ముగుస్తుందన్నారు.అనంతరం 2026 జనవరి 5 వ తేదీన అమ్మవారి అర్ధమాల ప్రారంభమై జనవరి 10 వ తేదీన ముగుస్తుందన్నారు.అనంతరం 11 రోజుల దీక్ష 2026 జనవరి 16న ప్రారంభమై జనవరి 20 తేదీన ముగుస్తుందని కృష్ణ స్వామి తెలిపారు.ఈ కార్యక్రమం లో తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన అర్చకులు,మండలి దీక్ష గురుస్వామి మర్రిబోయిన సూరిబాబు, పల్నాడు జిల్లా అమ్మవారి మాలధారణ ప్రచార సమితి అధ్యక్షులు యలమల వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గంజినబోయిన గోపయ్య, దాచేపల్లి మండల అధ్యక్షులు కొత్త రామారావు గంటా అమర్నాథ్, బొమ్మిరెడ్డి రాము భక్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందిపై దాడికి యత్నం



తెనాలి, మేజర్ న్యూస్ : ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులపై తిరగబడ్డ సంఘటన తెనాలిలో చోటుచేసుకుంది. పట్టణంలోని 32 వ వార్డు అమరావతి కాలనీలో జరుగుతున్న కట్టడాన్ని శనివారం అడ్డుకున్నారు. అనధికారికంగా నిర్మిస్తే తొలగిస్తామని డిబ్బంది సదరు నిర్మాణదారులను హెచ్చరించారు. దీంతో వారు అధికారులపై తిరగబడ్డారు. పనులు అడ్డుకుంటే పలుగుతో పొడిగిస్తామని స్థానికులు దాడికి యత్నించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. దీనిపై మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

# శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలోపలు ప్రారంభోత్సవాలు



మాచవరం, మేజర్ న్యూస్ :పల్నాడు జిల్లా, గురజాల నియో జకవర్గం, మాచవరం మండలం, మోర్జంపాడు గ్రామంలోని శ్రీ భ్రమ రాంబా సమేత బుగ్గ మల్లేశ్వరస్వామి దేవస్థానము నందు శ్రీ భ్రమరాంబా అమ్మవారి ఆవరణలో నూతనముగా నిర్మించిన "శ్రీ భ్రమరీ ఆచ్ఛాదనా మండపము"ను మరియు "దేవాలయ చరిత్ర శిలాఫలకం" ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గారు పాల్గొని శ్రీ భ్రమరాంబా అమ్మవారి ఆవరణలో నూతనముగా నిర్మించిన "శ్రీ భ్రమరీ ఆచ్ఛాదనా మండపము"ను మరియు "దేవాలయఈ చరిత్ర శిలాఫలకాన్ని" ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, నాయకుడు ఆలయ కమిటీ మెం బర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంగళగిరిలో ఏఎంసీ చైర్మన్ ల రాష్ట్ర సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరవుతున్న వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల( ఏఎంసీలు ) చైర్మన్ ల రాష్ట్ర సదస్సు ను గుంటూరు జిల్లా మంగళగిరిలో ఈ నెల 7 వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ లో చైర్మన్ ల సమావేశం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో ఏఎంసీల ప్రాధాన్యతను మరింత విస్తరించేందుకు తీసుకోవాల్సిన భవిష్యత్తు కార్యాచరణ పై సదస్సులో చర్చించనున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ ల సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హాజరవుతున్నారు.

## నెలాఖరు లోపు వడ్డీ లేకుండా రెండో అర్ధ సంవత్సరం పన్ను చెల్లించాలి



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : గుంటూరు నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను బకాయిదారులందరూ డిసెంబర్ నెలాఖరు లోపు వడ్డీ లేకుండా రెండో అర్ధ సంవత్సరం పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని, ఇప్పటికే నగరపాలక సంస్థకు రూ.110 కోట్లు బకాయి ఉన్నాయని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి, నీటి, ఖాళీ స్థల పన్ను బకాయిలను ఈ నెలాఖరులోపు చెల్లించాలన్నారు. ప్రస్తుత అర్ధ సంవత్సరానికి జనవరి 1వ తేదీ నుండి వడ్డీ జమ అవుతుందని తెలిపారు. ఇప్పటికే అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లకు, రెవెన్యూ అధికారులకు పన్ను వసూళ్ళకు రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు కూడా జారీ చేయడం జరుగుతుందని, అలాగే పన్ను చెల్లించని వారికి ట్యాప్ కనెక్షన్ తొలగింపులు జరుగుతున్నాయన్నారు. పన్ను చెల్లింపుదారులకు వీలుగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని మేనేజర్ ని ఆదేశించారు. కావున నగర ప్రజలందరూ మార్చి వరకు వేచి చూడకుండా పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్ కోర్సుకు ఉచిత శిక్షణ

**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ టి.సందీప్ బాబు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబరు 11వ తేదీ నుండి బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్ లోనూ, 22వ తేదీ నుండి టైలరింగ్ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ శిక్షణకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాశ్రీ కు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు అర్హులన్నారు. ఉచిత శిక్షణ సమయంలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించడం జరుగుతోందని వివరించారు. 19 నుండి50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఆసక్తి కలిగిన వారు ముందుగా తమ వివరాలను గుంటూరు కొత్తపేట యూనియన్ గామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, డోర్ నెంబరు - 14-1-14. ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్ లో ఉందన్నారు. తెల్ల రేషన్ కార్డు కాపీ, ఆధారకార్డు కాపీ, నాలుగు పాస్పోర్ట్ సైజు ఫోటోలు10 వ తరగతి సర్టిఫికెట్ తో నమోదు చేసుకోవాలని కోరారు. అదనపు వివరాలకు 0863 2336912, 9700687696, 8125397953. 9949930155, 9703405066 కు సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు.

## సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: ఆలయ మర్యాదలతో హోం మంత్రికి ఘన స్వాగతం పలికిన అధికారులు.కప్పస్తంభం ఆలింగనం స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం చేసిన పండితులు. మంత్రి అనితకు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేసిన అధికారులు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లు పరిశీలించిన హోం మంత్రి అనిత.క్యూ లైన్లు లో చిన్నారులకు పాలు పంపిణీ చేసిన మంత్రి.భక్తులతో మాట్లాడి,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి. హోం మంత్రి వంగలపూడి అనిత కామెంట్స్దేముని దయవల్ల ఎన్డియే కూటమి ఏర్పడిన తరువాత ఆలయాల పరిరక్షణ, ప్రక్షాలనకు నడుంబింగించాం.ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఆలయాలకు వచ్చిన భక్తులు ప్రశాంతంగా స్వామిని దర్శించుకొని, తీర్ధ ప్రశాదాలు తీసుకొని ఆనందంగా వెళ్ళేటట్లు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు వైభవంగా నిర్వహించాం. లక్షల్లో భక్తులు అమ్మవారిని దర్శించికున్నారు. రాబోయే ప్రధాన ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి అనిత వివరించారు.

## టెండర్ పొందిన ఏజన్సీకే నగరంలోని మాంస వ్యర్థాలను ఇవ్వాలి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పర్యావరణ హితంగా ఉండేలా మాంస వ్యర్థాలను తరలించడానికి టెండర్ పొందిన ఏజన్సీకే నగరంలోని మాంస విక్రయదారులు వ్యర్థాలను ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో మాంస వ్యర్థాలను తరలించడానికి టెండర్ పొందిన ఏజన్సీ ప్రతినిధులు, చికెన్ షాప్ ల అసోసియేషన్ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చికెన్, మటన్, చేపల విక్రయదారులు తమ షాప్ లలో వచ్చే వ్యర్థాలను అనధికార వ్యక్తులకు ఇవ్వడం వలన వారు సక్రమంగా తీసుకెళ్లక పోవడంతో వాటిని డ్రైన్లలో, రోడ్ల పక్కన వేయడం వలన పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వ్యర్థాలను వీధి కుక్కలు తింటూ అగ్రెసివ్ గా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనుక జిఎంసి అధీకృత ఏజన్సీ ప్రతినిధులకే అందించాలన్నారు. ఈ సందర్భంగా చికెన్ స్టాల్స్ నిర్వహకులు తమకు స్థలం కేటాయిస్తే వ్యర్థాల ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలియచేయగా, స్పందించిన కమిషనర్ ప్రతిపాదనలు ఇస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో జిల్లా బాయిలర్ చికెన్ స్టాల్స్ ప్రెసిడెంట్ కిషోర్, పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ సురేష్, మాంస వ్యర్థాలను తరలించడానికి టెండర్ పొందిన ఏజన్సీ నుండి రఫీ పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శులు ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయ కార్యదర్శులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కృష్ణబాబు కాలనీ, కెవిపీ కాలనీ, నల్లపాడుల్లోని పలు ప్రాంతాలను పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సమస్యలను స్థానికంగానే కార్యదర్శులు ఎప్పటికప్పుడు పరిష్కారంకు చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలు ఇంటి వద్ద నుండే పురపాలక సేవలను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పురమిత్ర, మన మిత్రలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్గించాలన్నారు. వార్డ్ సచివాలయం పరిధిలో జరిగే అభివృద్ధి పనులను ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయడం ప్రాధమిక విధి అని, పనుల్లో నాణ్యత లోపాలు గుర్తిస్తే తొలుత కార్యదర్శే భాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి, ప్రతి ఇంటి నుండి తడిపొడిగా వ్యర్థాలను తీసుకోవాలని, రోడ్ల మీద చెత్త డంపింగ్ పాయిం లు ఉండడానికి వీలు లేదన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో మధ్యాహ్నం కార్మికులు తప్పనిసరిగా డ్రైన్ల శుభ్రం, గ్యాంగ్ వర్క్ లు చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో డిఈఈ వెంకటరమణ, ఎస్ఎస్ ఐజాక్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం ఆర్థిక సుస్థిరత రాజకీయ భాగస్వామ్యంతోనే సాధ్యం



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అంబేద్కర్ 69 వ వర్ధంతి సభ గుంటూరు దళిత బహుజన ఫ్రెండ్ కార్యాలయంలో శనివారం డిపి జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సభకి ముఖ్యఅతిథిగా దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. సామాజిక న్యాయం ఆర్థిక సుస్థిరత రాజకీయ భాగస్వామ్యంతో సమ్మిళిత , సమృద్ధ భారత దేశాన్ని భారత రాజ్యాంగం ద్వారా నిర్మించిన అసలు సిసలైన దేశ భక్తుడని ఆయన పేర్కొన్నారు ,అంబేద్కర్ భావజాలశీ ద్వారానే అణగారిన కులాలకు ,మహిళలకు, శ్రామిక వర్గాలకు హక్కులను రాజ్యాంగంలో పొందు పరిచారని ఆయన గుర్తు చేశారు. ఇంకా ఈ సభలో దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు సాదు మాల్యాద్రి, డెన్నిస్ రాయ్, బత్తుల వీరస్వామి అడ్వకేట్ సురేష్, చంద్ర నాయక్ ,ఉగ్గం సాంబశివరావు కోటేశ్వరరావు సాంబశివరావు ప్రశాంతి , కమల కుమారి పొందుగల ప్రకాష్, నోసిన కోటేశ్వరరావు, పాలకాయల వెంకట్, అబ్రహం , ఏ.కుమార్ సూరి బాబు,బట్టు సురేంద్ర దేగల సీతారామయ్య , జి.మురళీ, తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## అన్నక్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పనలో జిఎంసి ప్రత్యేక శ్రద్ధ



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: అన్నక్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పనలో జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం చుట్టగుంట సెంటర్లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారికి ఏ ఇబ్బంది లేకుండా లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటు, ఎక్కడైనా మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. పరిసరాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలన్నారు. ఈగలు, ఇతర క్రిమి కీటాకాలు రాకుండా డిస్ ఇన్ఫెక్షన్ చర్యలను మలేరియా సిబ్బంది చేపట్టాలన్నారు. అలాగే ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శు భ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, సమయ పట్టిక కనిపించేలా బోర్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

# భాషను బ్రతికించుకుంటేనే మనిషికి మనుగడ

- తెనాలిలో తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవంలో వక్తలు
- బొల్లిముంత శివరామకృష్ణకు ఘన నివాళులు



**తెనాలి మేజర్ న్యూస్ :** భాషను బ్రతికించుకుంటేనే మనిషికి మనుగడ అని, భాషా సంస్కృతాలు జీవన విధానానికి ప్రతిబింబాలని పలువురు సాహితీ వేత్తలు, ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బొల్లి ముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం ప్రారంభమయ్యాయి. తెనాలి మండల తహసిల్దార్ కేవీ గోపాలకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి మహోత్సవాలను ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు చందు సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు. తాహసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, మానవతా విలువలను పెంచుకునేందుకు గొప్ప వారి జీవిత చరిత్రలను తెలుసుకోవాలన్నారు. శివరామకృష్ణ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యఅతిథి, అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు మాట్లాడుతూ, తెలుగు భాష తెలుగు సాహిత్యం ఎందుకు అవసరమని కొందరు ప్రజా ప్రతినిధులు మాట్లాడటం శోచనియమన్నారు. భాష ఎందుకు ప్రాముఖ్యత సంతరించుకుందో తెలిసినవారు విద్యార్థులకు చెప్పాలన్నారు. విద్యార్థులను తప్పుదారి పట్టించవద్దని గురువులను తల్లిదండ్రులను కోరారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్ మాట్లాడుతూ, తెలుగు భాష మాధుర్యం వాటి అచ్చుల్లోనే ఉందని అన్నారు. తమిళులకు మనం గిట్టకపోయినా త్యాగరాజ కీర్తనలు పాడుకుంటున్నారంటే మన తెలుగు భాష గొప్పదనం తెలుస్తుందన్నారు. తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి సుందర తెలుగు అని కితాబు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు ఆచార్యులు నారిసెట్టి వెంకట కృష్ణారావు, మొవ్వ సత్యనారాయణ, బొల్లిమంత కృష్ణ, చింతల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం మెగా తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. తన్నీరు శివశంకర్ బి వెంకట్, భీమేశ్వర ప్రసాద్, కే రమేష్ పర్యవేక్షించారు.

# శ్రీవారి భక్తులనమ్మకాలతో రాజకీయం చేస్తే వైయస్సార్ గతే పడుతుంది

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో జరిగిన దొంగతనం కేసు చాలా చిన్నది దాని విషయంలో కూటమి ప్రభుత్వం పెద్దది చేసి చూపిస్తానని నయవంచకుడు మోసగాడు జగన్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని దర్శనపు శ్రీనివాస్ అన్నారు. గుంటూరులోని బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కోట్లాదిమంది శ్రీవారి భక్తులతో వారి నమ్మకాలతో రాజకీయం చేయాలనుకుంటే స్వామివారి ఆగ్రహానికి గురై మీ నాన్నకి పట్టిన గతే నీకు పడుతుందని శ్రీనివాస్ తెలిపారు. కూటికి లేని పేదవాడు సైతం తిరుపతికి వెళ్లే ముందు తన దగ్గర ఉన్న 100 రూపాయల సైతం. ఒక పసుపు గుడ్డలో ముడుపు కట్టుకొని భక్తిశ్రద్ధలతో తీసుకునే వెళ్లి శ్రీవారి హుండీలో వేస్తారు. అలాంటి భక్తులు వేసిన కానుకలను జగన్ ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు దొంగతనం చేసి సుబ్బారెడ్డి కరుణాకర్ రెడ్డి జగన్ భార్య భారతి వాటాలు వేసుకుని పంచుకొని ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారని శ్రీనివాస్ తెలిపారు. జగన్మోహన్ రెడ్డి తన భార్య అయిన భారతిని గాని, రాజశేఖర్ రెడ్డి తన భార్య అయిన విజయమ్మని, తీసుకొని ఏ రోజు కూడా తిరుపతికి వెళ్లలేదు. జన్మత విదేశీ క్రైస్తవ మతం స్వీకరించిన ఈ దరిద్రులు తిరుమల తిరుపతి దేవస్థానం గురించి అక్కడ జరిగిన అపచారాలు గురించి మీడియా ముందు వ్యంగంగా మాట్లాడటం బాధాకరం విషయమని శ్రీవారి భక్తులందరూ కూడా మరోసారి వైస్ కుటుంబం ముఖ్యమంత్రి పదవి చేపట్టకుండా ఓటు ద్వారా మన ఐక్యత చాటుకోవాలని పరకామణి దొంగతనం విషయంలో జగన్మోహన్ రెడ్డి తన బాబాయ్ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిని ముద్దాయిలుగా చేసి అరెస్టు చేసి శ్రీవారి ఆలయం ముందు నేరస్తులుగా నిలబెట్టి స్వామివారికి స్వామి వారి భక్తులకి క్షమాపణ చెప్పే విధంగా కూటమి ప్రభుత్వం.. వెంటనే చర్యలు చేపడితే బాగుంటుందని దర్శనపు శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా మొదటి నుండి పరకామణి దొంగతన విషయంలో శ్రీవారి భక్తుడుగా ఒక బాధ్యత గల పౌరుడుగా టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి చేస్తున్న పోరాటం. చాలా గొప్ప విషయం. ఆయన నా దృష్టిలో ఒక అన్నమయ్య లాగ నేను భావిస్తున్నాను. భాను ప్రకాష్ రెడ్డి చేస్తున్న ఈ ఉద్యమానికి శ్రీవారి భక్తుడుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నేనెప్పుడూ అండగా ఉంటాననిశ్రీనివాస్ మీడియాకి తెలిపారు. పరకామణిలో దొంగతనం అనేది ఒక చిన్న విషయం కాదని, దాదాపుగా కోట్లాది రూపాయల స్కామ్ స్వామివారి నిధిని దోచుకున్న దొంగలు రాజశేఖర్ రెడ్డి కుటుంబం అని శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశ సత్యనారాయణ బజరంగ్ రామకృష్ణ తోట శ్రీనివాస్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ధార అంబేద్కర్ విమలా దేవి మండల అధ్యక్షులు అనిల్ గాయత్రి ఇంకా శ్రీవారి భక్తులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# దాచేపల్లి లో అంబేడ్కర్ 69వ వర్ధంతి వేడుకలు

❖ నివాళులర్పించిన జంగా కృష్ణమూర్తి

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు శనివారం దాచేపల్లి పట్టణం లో నిర్వహించారు. పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ, టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించటం తో బడుగు, బలహీన వర్గాల చేయూత కోసం అనేక నిబంధనలు రూపొందించిన మహానుభావుడు అంబేద్కర్ గా కొనియాడారు. 69 వ వర్ధంతి సందర్భంగా ఆయన ను స్మరించుకోవడం సంతోషం గా ఉందన్నారు. దేశం లో అన్ని వర్గాలు, మతాలు ఒక్కటేనని చాటిచెప్పిన బాంధవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. జీవితం లో చివరి శ్వాస వరకు ఆయన బడుగు వర్గాల కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి గా జంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో పల్నాడు బలహీన ఐక్య వేదిక కార్యదర్శి, కౌన్సిలర్ షేక్ షరీఫ్, శ్రీనగర్ మాజీ సర్పంచ్ మాశెట్టి పుల్లారావు, పి వి నరసింహారావు లు పాల్గొన్నారు. అధేవిదంగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపురం లోని పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ గా తంగెడ రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న వైసిపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచం లో ఏ దేశం లో లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు అంబేద్కర్ అని పార్టీ సీనియర్ నాయకులు మందపాటి రమేష్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య లు కొనియాడారు. పలువురు నాయకులు అంబేద్కర్ ఘనత ను కొనియాడారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ టిజీవి కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. కార్యక్రమం లో ఎంపిపి కందుల, పార్టీ సీనియర్ నాయకులు మునగా పున్నారావు, జాన్, షేక్ జాకీర్ హుస్సేన్ కోట కృష్ణ, షేక్ టామటా సుభాని, పార్టీ నాయకులు కొమరాబత్తిన విజయ్, షేక్ ఖాదర్, తిరుపతి రెడ్డి, ఈదా వెంకటరెడ్డి, మందపాటి వీరారెడ్డి, పరిమి బాబు, ముడి విక్టర్, బండ్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**తెనాలి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ 69వ వ వర్ధంతిని వైయస్సార్సీపి లీగల్ సెల్ పట్టణ అధ్యక్షులు పిల్లి ప్రేమ రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. 13వ వార్డు కౌన్సిలర్ కుర్ర సుజాత, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి యద్రపాటి అశోక్ కుమార్ తదితరులు చినరావురులోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కుర్ర సుజాత మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారని అన్నారు. బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకునే విధంగా రాజ్యాంగ నిర్మాణాన్ని చేపట్టిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కుతుందని ఆయన అన్నారు. వైయస్సార్సీపి లీగల్ సెల్ అధ్యక్షులు పిల్లి ప్రేమ రాజు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను భారతీయులంతా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. కార్యక్రమంలో దేవరపల్లి కిషోర్ కుమార్, పిల్లి వీరయ్య, కుర్ర శీను, బడుగు బుజ్జి రామకృష్ణ, దేవరపల్లి భూషణం, కనపర్తి డేవిడ్, బెన్నీ, దీనమ్మ తిరుమలేశ్వరి శోభ, పల్లె శామ్యూల్ విజయ్, సూరిబాబు బాబురావు, నరేంద్ర సుశీలరావు, న్యాయవాదులు అమృతలూరు అశోక్, కనపర్తి మధుకర్, సతీష్ చంద్ర, కర్రీ అంబేద్కర్, స్థానిక ప్రజలు, అంబేద్కర్ అభిమానులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలంలో అలరించిన మంగళగిరి నాట్యకారిణి నృత్య ప్రదర్శన



**మంగళగిరి మేజర్ న్యూస్ :** శ్రీశైలం మల్లిఖార్జున స్వామి సన్నిధిలో మార్గశిర ఆరుద్ర సందర్భంగా జరుగుతున్న ఉత్సవాల్లో మంగళగిరికి చెందిన నాట్యకారిణి ( మంగళగిరి శివాలయం ప్రధాన అర్చకులు తెలిదేవరపల్లి మహేష్ కుమార్ శర్మ కుమార్తె) శ్రీ సమన్విత (8) కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. శని, ఆదివారాల్లో నృత్య ప్రదర్శన కొనసాగుతుందని మహేష్ శర్మ తెలిపారు. గతంలో రాష్ట్ర స్థాయిలో పలు ప్రాంతాల్లో సమన్విత తన నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శ్రీశైలం ఆలయ కార్య నిర్వాహణాధికారితో పాటుగా మంగళగిరికి చెందిన పలువురు ప్రముఖులు చిన్నారి సమన్వితకు అభినందనలు తెలియజేస్తున్నారు. శ్రీశైలం జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొని నాట్య ప్రదర్శన చేయడం తనకు లభించిన అదృష్టం అని శ్రీసమన్విత చెప్పారు.

# వివక్షతల నుండి విముక్తి కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** వివక్షతల నుండి విముక్తి కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ పి విజయకుమార్ అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ దేశ దార్శనీకుడు అందించిన రాజ్యాంగమే పరిపాలనకు దిక్సూచి అన్నారు. ప్రభుత్వాలు అంబేద్కర్ స్ఫూర్తితోనే పేదవర్గాల విద్య, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎస్ ఐ నాగలక్ష్మి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116